



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శుక్రవారం 20 జూన్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8

# బనకచర్లను అడ్డుకోండి



**మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి-సాగర్**

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ముందు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ప్రతిపాదన

- తెలంగాణ ప్రయోజనాలకు ఈ ప్రాజెక్టుతో విఘాతం
- ఎలాంటి అనుమతులు, ఆర్థిక చేయూతనివ్వొద్దు
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్, ఉత్తమ్ ఫిర్యాదు
- గోదావరిలో 1,000, కృష్ణాలో 500 టీఎంసీల వినియోగానికి ఎన్‌వోసీ ఇవ్వండి
- పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండ

**న్యూఢిల్లీ**

తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఏపీ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి - మిగతా2లో




## ఎయిరిండియా బ్లాక్‌బాక్స్ విదేశాలకు..

- అహ్మదాబాద్ ప్రమాదంలో 198 మృతదేహాల అప్పగింత
- విమాన శకలాలు, తోకభాగం ఇంకా ఘటనా స్థలిలోనే





## అమెరికా విద్యార్థి వీసాల జారీ మళ్లీ షురూ

- అమెరికా చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం శుభవార్త
- సామాజిక మాధ్యమాల వెట్టింగ్ తప్పదు
- విదేశీ విద్యార్థులు 15% కంటే తక్కువ ఉన్న విద్యాసంస్థల ఎంపికకు ప్రాధాన్యం!

### మావోయిస్టులకు సహకరించినట్లు

# ఆధారాలేంటి?



- వారిపై కేసులేం నమోదు కాలేదు కదా..!
- ఫోన్ల అక్రమ ట్యాపింగ్‌పై ప్రభాకర్‌రావుకు సిట్ ప్రశ్నలు

**హైదరాబాద్**

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విడతలవారీగా విచారిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా విచారించగా.. గురువారం నాలుగోసారి సుదీర్ఘంగా మాట్లాడింది. ఉదయం 11 గంటల సమయంలో సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను ఎనిమిదిన్నర గంటలకుపైగా ప్రశ్నించింది. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు రాజకీయనేతలు, ఐఏఎస్‌లు, వ్యాపారవేత్తలు, - మిగతా2లో

## తక్కువ పంట కాలం.. అధిక దిగుబడి

- కొత్తగా సన్నరకం వరి వంగడాలను అభివృద్ధి చేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం
- నాణ్యమైన వంగడాలను అందుబాటులోకి తెస్తున్న వరి పరిశోధన కేంద్రాలు






## కొత్తగా 25 స్టార్ హెూటళ్లు!

- ఐటీ కారిడార్, విమానాశ్రయం, జీనోమ్ వ్యాలీ ప్రాంతాల్లో ఏర్పాటుకు ప్రణాళిక
- ఇప్పటికే పలు సంస్థల ఒప్పందాలు
- 2032 నాటికి కొత్తగా ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి

### సైనిక చర్యపై రెండు వారాల్లో

## ట్రంప్ నిర్ణయం

- వైట్‌హౌస్ కీలక ప్రకటన..
- ఈ యుద్ధంలోకి అగ్రరాజ్యం అమెరికా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది
- అణు కార్యక్రమాన్ని బూచిగా చూపి ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు సిద్ధమవుతోంది.




## టీవీలకు కనెక్ట్ అవుతున్నారు!

- 3 కోట్లకు చేరిన కనెక్టెడ్ టీవీల సంఖ్య..
- ఏడాదిలో 30 శాతం పెరిగిన వైనం
- కొత్తగా తోడైన 3.5 కోట్ల వీక్షకులు..
- పూర్తి డిజిటల్ టీవీ వీక్షకులు 23%

# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

- నదుల బేసిన్లపై కనీస అవగాహన లేకుండా మాట్లాడారు
- బనకచర్ల ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో తెలియకపోతే ఎలా?
- మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం
- ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోవడం చేతకాక అబద్ధాలు చెబుతున్నారు
- తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు



**హైదరాబాద్**

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నదుల బేసిన్‌ల గురించి బేసిక్ నాలెడ్జ్ (కనీస అవగాహన) లేకుండా మాట్లాడారు. బేసిన్ (పరివాహక ప్రాంతం)ల కంటే కూడా బ్యాగుల మీదే నాలెడ్జి బాగా ఉన్నట్లు ఉంది. నదీ పరివాహక ప్రదేశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటూ రాష్ట్రం పరువు తీశారు..' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా కేంద్ర మంత్రులను కలుస్తూ అనుమతులు కోరుతుంటే, కనీసం ఆ ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో కూడా సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 'రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారు. అంతులేని అజ్ఞానంతో మూర్తీభవించిన మూర?త్వంతో మాట్లాడారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో తెలియదు. ఇవేవీ తెలుసుకోకుండా సీఎం ఏం చేస్తున్నట్లు..?' అంటూ మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన - మిగతా2లో

### 54 ఉన్నత విద్యాసంస్థలకు

# గ్లోబల్ గుర్తింపు




- క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2026లో భారత్ కొత్త రికార్డు
- వరుసగా 14వ సంవత్సరం 'ఎంఐటీ'టాప్..
- ఆ తర్వాత స్థానాల్లో ఇంపీరియల్ కాలేజ్ లండన్.. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం
- ప్రపంచ 123వ ర్యాంకుతో దేశంలో ఐఐటీ ఢిల్లీ టాప్.... 118 నుంచి 129కి పడిపోయిన ఐఐటీ బాంబే ర్యాంకు
- ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ ర్యాంకుల్లో పురోగతి
- ఐఐటీ హైదరాబాద్‌కు 664వ ర్యాంకు..
- ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హర్షం

# బనకచర్లను అడ్డుకోండి

-మొదటిపేజీ తరువాయి

దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో రేవంత్, ఉత్తమ్‌తోపాటు ఎంపీలు మల్లురవి, రఘువీర్ రెడ్డి, నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళన నెలకొందని వివరించారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ%-%1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు.

2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని, అయితే బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కోరారు.

**వరద నిజమైతే ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధానంపై చర్చిద్దాం**

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి పాటిల్‌కు రేవంత్, ఉత్తమ్ వివరించారు. గోదావరి అవార్డు ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు కొనసాగిస్తూనే ఉందని చెప్పారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం%-%బనకచర్లకు బదులు, కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి%-%నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లో రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కేంద్రం స్పందన సానుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీఎం స్పష్టం చేశారు.

**1,500 టీఎంసీలను వాడుకునేలా..**

' తెలంగాణకు గోదావరి నదిలో 1,000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1,500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి శాఖ, ఏపీ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్రం ఆమోదం తెలపాలని సీఆర్ పాటిల్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటి న్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీ లిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

' ఏపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతు ల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని సీఎం రేవంత్ అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నా రు. పాలమూరు%-%రంగారెడ్డి, సమ్మక్క%-%సారక్క, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు అన్ని రకా ల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

' గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవానికి నిధులు కేటాయించాలని కేంద్ర

# మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి-సాగర్

న్యూఢిల్లీ

గోదావరి వరద జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ.. గతంలో కేంద్రం ప్రతిపాదించిన ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ అనుసంధాన ప్రక్రియను మళ్లీ తెరపైకి తెచ్చింది. గోదావరి జలాలను వినియోగించదలిస్తే కేంద్రం సాయమందించే ఇచ్చంపల్లి–సాగర్ లింకు ప్రాజెక్టుపై చర్చించేందుకు తాము సిద్ధమని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ మేరకు ఒక ప్రతిపాదనను తాజాగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ముందుంచారు. దీంతో నాలుగేళ్ల కిందట గోదావరి%-%కావేరి అనుసంధాన ప్రక్రియలో భాగంగా జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) తయారు చేసిన ఇచ్చంపల్లి%-%సాగర్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)పై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 247 టీఎంసీల మళ్లింపు ఎన్‌డబ్ల్యూడీఏ 2020%-%21లో రూపొందించి సంబంధిత రాష్ట్రాలకు అందజేసిన డీపీఆర్‌లో..ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధాన ప్రాజెక్టు, జలాల లభ్యత, మళ్లించే విధానం, అవసరమయ్యే నిధులు, ఆయా రాష్ట్రాలకు దక్కే నీటి వాటాలు, వృద్ధిలోకి వచ్చే ఆయకట్టు తదితర అంశాలను స్పష్టంగా పేర్కొంది. దీని ప్రకారం.. తెలంగాణలోని ఇచ్చంపల్లి వద్ద గోదావరి నదిపై 15.8 టీఎంసీల సామర్థ్యంతో బరాజ్ నిర్మించి తమిళనాడులో కావేరి నదిపై ఉన్న గ్రాండ్ ఆనకట్ట వరకు 247 టీఎంసీల నీటిని మళ్లిస్తారు. బరాజ్ నుంచి రోజుకు 2.2 టీఎంసీల చొప్పున నీటిని సాగర్‌కు మళ్లిస్తారు. ఈ దారిలో గొట్టిముక్కల బ్రాంచి కాలువ కింద నల్లగొండ జిల్లాలోని మునుగోడు, చండూరు ప్రాంతాల్లో 80 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, ఎస్సారెస్పీ%-%2 కింద 1.78 లక్షలు, ఎస్ఎల్‌బీసీ కింద 1.09 లక్షల హెక్టార్లకు నీరందించాల్సి ఉంటుంది. ఇక ఏపీలో సాగర్ కుడి కాలువ కింద 1.26 లక్షల హెక్టార్లు,



నాగార్జునసాగర్%-%సోమశిల కింద 1.68 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు నీటిని ప్రతిపాదించారు. సోమశిల%-%కావేరి మధ్య 2.5 లక్షల హెక్టార్లకు నీటి సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి.

**మూడు రాష్ట్రాలకు 230 టీఎంసీలు**

గోదావరిలో వరద ఉండే జూన్%-%అక్టోబర్ నెలల్లో 143 రోజుల్లో 247 టీఎంసీలను మళ్లిస్తారు. ఇందులో ఆవిరి నష్టాలు పోనూ మిగిలే 230 టీఎంసీలలో తెలంగాణ 65, ఆంధ్రప్రదేశ్ 79.9, తమిళనాడు 84 టీఎంసీలు వినియోగించుకునేలా ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు ఆ సమయంలోనే రూ.85 వేల కోట్ల మేర వ్యయాన్ని అంచనా వేసింది. ఇచ్చంపల్లి నుంచి సాగర్‌కు నీటిని మళ్లించే క్రమంలో మూడు లిఫ్టులు నిర్మించాల్సి ఉండగా, వీటి నిర్వహణకు 3,840 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరమవుతుందని, ఇందుకు ఏటా రూ.770 కోట్ల ఖర్చవుతుందని లెక్కగట్టింది. ఇక ఇచ్చంపల్లి వద్ద నిర్మించే బరాజ్‌తో 9,300 హెక్టార్లు ముంపునకు గురికానుండగా, 22 వేల మంది నిరాశ్రయులవుతారని ఎన్‌డబ్ల్యూడీఏ పేర్కొంది. అయితే ఈ ప్రతిపాదనను అప్పట్లో తెలంగాణ వ్యతిరేకించింది. దీనికి దిగువన అకినేపల్లి నుంచి ఒక ప్రతిపాదన, తుపాకులగూడెం నుంచి మరో ప్రతిపాదన, దుమ్ముగూడెం నుంచి ఇంకో ప్రతిపాదన సిద్ధం చేశారు. అయితే ఇంద్రావతి మిగులు జలాలపై ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో దీనిపై చర్చోపచర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ పోలవరం%-%బనకచర్ల చేపట్టడంతో, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ తాజాగా ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధానాన్ని తెరపైకి తెచ్చింది. దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

-మొదటిపేజీ తరువాయి


విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలా?**

'తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదని బుధవారం ఆయన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో తేలిపోయింది. నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ కూడా బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉందని చెప్పడం విడ్డూరంగా ఉంది. బనకచర్ల విషయంలో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అప్రమత్తం చేస్తే, సీఎం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలు మాట్లాడుతున్నాడు. ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో.. 'ఈ భేటీని రాజకీయ వేదికగా మార్చకు..బనకచర్ల ఆపాలి' అని మా రవిచంద్ర అంటే సీఎం అబద్ధాలకు వేదికగా మార్చారు. ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవడం చేతకాని సీఎం చెప్తున్న అబద్ధాలకు అంతు ఉండటం లేదు. రేవంత్‌రెడ్డి కుసంస్కారి.. వదరుబోతు. ఆయన నల్లమల పులిబిడ్డ కాదు..వెకిలి మాటల వెర్రిబిడ్డ. మేం ఉద్యమాల నుంచి వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు..' అంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏపీకి రేవంత్ దాసోహం అవుతున్నారు..**

'గోదావరిలో 1,000, కృష్ణా నదిలో 500 టీఎంసీలు తెలంగాణకు తీసుకుని, మిగిలిన జలాలను ఏపీకి తరలించుకునేందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ ఆయన జాగీరు కాదు. చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద బతకడాన్ని రేవంత్ మానుకోలేక



పోతున్నారు. ఏపీకి దాసోహం అవుతూ బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. రేవంత్ చేసిన ద్రోహానికి ఆయనను ఉరి తీసినా తప్పులేదు.

నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు. చంద్రబాబుకు రేవంత్‌కు మధ్య ఆదిత్యనాథ్ దాస్ అనుసంధాన కర్తగా పనిచేస్తున్నాడు. గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి దోచి పెట్టేందుకు అవి రేవంత్ అయ్య సొమ్ము కాదు. ఆయన కేవలం తెలంగాణకు కాపలాదారు మాత్రమే..' అని మాజీమంత్రి అన్నారు.

**మేం అంగీకరించామనడం శుద్ధ అబద్ధం**

'తెలంగాణకు సాగునీటి కోసం పరితపించిన కేసీఆర్ రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. పోలవరం ద్వారా పెన్నా బేసిన్‌కు నీరు తరలిస్తే కృష్ణా బేసిన్‌లో 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని గతంలో అఫిడవిట్ ఫైల్ చేశాం. గోదావరిలో సగటున ఏటా 3 వేలకు పైగా టీఎంసీలు సముద్రంలో కలుస్తాయని సీడబ్ల్యూసీ లెక్కల ఆధారంగా కేసీఆర్ అంచనా వేసి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రస్తావించారు. కానీ రేవంత్‌రెడ్డి వాస్తవాలను వక్రీకరించి బనకచర్లకు గత ప్రభుత్వం అంగీకరించినట్లు అబద్ధాలు చెప్తున్నారు. తెలంగాణను సంప్రదించకుండా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేపడితే అంగీకరించేది లేదని గతంలోనే అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కుండబద్ధలు కొట్టారు. కానీ రేవంత్ మాత్రం 1,000 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చి, మీరు ఎన్ని జలాలు అయినా తరలించుకోండి అని ఏపీకి చెప్తున్నారు..' అని హరీశ్‌రావు ఆరోపించారు.

**ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం..**

'కృష్ణా%-%గోదావరి నదీ జలాల అనుసంధానం గురించి కేసీఆర్ చేసిన ప్రతిపాదనకు గతంలో ఏపీ సీఎం జగన్ అంగీకరించక పోవడంతో అది ముందుకు సాగలేదు. తెలంగాణతో సంబంధం లేకుండా కృష్ణా%-%గోదావరి అనుసంధానికి అంగీకరించే ప్రసక్తే లేదు. గోదావరి జలాల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం. అవసరమైతే రైతుల పక్షాన కోర్టులను ఆశ్రయిస్తాం..' అని హరీశ్‌రావు ప్రకటించారు.

మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, అనిల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరించినట్లు ఆధారాలేంటి?

-మొదటిపేజీ తరువాయి

జర్నలిస్టులకు సంబంధించి వందల సంఖ్యలో ఫోన్లపై నిఘా ఉంచడానికి గల కారణాలపై మరోసారి ఆరా తీసింది. మావోయిస్టులకు సహకరిస్తున్నారనే కారణాన్ని చూపి లీగల్ ఇంటర్‌సెప్షన్(ఎల్ఐ)కి అనుమతి తీసుకోవడంపై కీలక ప్రశ్నలు వేసింది. ఈ కారణం చూపే తమ నుంచి అనుమతులు తీసుకున్నారని హోంశాఖ అప్పటి ముఖ్య కార్యదర్శి డా.జితేందర్, నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్ లిఖితపూర్వక వాంగ్మూలాలు ఇవ్వడంతో సిట్ దీనిపైనే ప్రశ్నలడిగినట్లు సమాచారం. "మీ బృందం ఎవరిపైన అయితే నిఘా పెట్టిందో వారు మావోయిస్టులకు సహకరించారనేలా ఏమైనా ఆధారాలున్నాయా? రోజుల వ్యవధిలోనే వందల సంఖ్యలో నేతలు, జర్నలిస్టులు కూడబలుక్కుని మావోయిస్టులకు సహకరించారని ఎలా భావించారు? ఒకవేళ మావోయిస్టులకు సహకరించడమే నిజమైతే అందుకు సంబంధించి శాంతిభద్రతల ఠాణాల్లో కేసులెందుకు నమోదు కాలేదు" అని ప్రశ్నించినట్లు తెలిసింది. వీటికి సమాధానాలు చెప్పడంలో ప్రభాకర్‌రావు విఫలమైనట్లు సమాచారం. దర్యాప్తునకు ఆయన సరిగ్గా సహకరించడం లేదనే భావనకు సిట్ వచ్చినట్లు కనిపిస్తోంది. తప్పుడు సమాధానాలు చెబుతున్నారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా ఆయన ఇదే తరహాలో సమాధానాలు దాటవేస్తే దర్యాప్తునకు సహకరించడం లేదనే విషయాన్ని సిట్.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. విచారణ క్రమంలో 'ఎమ్మెల్యేలకు ఎర'కు సంబంధించి సైతం ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ ముగిసిన అనంతరం రాత్రి సుమారు ఏడున్నర గంటల సమయంలో ప్రభాకర్‌రావు తిరిగి వెళ్లిపోయారు. శుక్రవారం ఆయన్ని సిట్ మరోసారి విచారణకు రమ్మంది.

## కొత్తగా 25 స్టార్ హోటళ్లు!

హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ఆతిథ్య రంగం ఊపందుకుంటోంది. రానున్న ఆరేడేళ్లలో 25 వరకు స్టార్ హోటళ్లు, రిసార్టులు రాబోతున్నాయి. అంతర్జాతీయంగా పేరున్న పలు హోటళ్లు, దేశీయంగా ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలు కొత్త ప్రాంతాల్లో విస్తరించేందుకు డెవలపర్లతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. వీటిలో అత్యధికం ఐటీ కారిడార్‌లో, శంషాబాద్ విమానాశ్రయ మార్గం, జీనోమ్ వ్యాలీ ఉన్న శామీర్‌పేట, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుకాబోతున్నాయి. 2032 నాటికి వీటిలో ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి రానున్నాయి. ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్.. మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్)కు రాజధానిగా ఎదుగుతోంది. ఇటీవల మిస్ వరల్డ్ పోటీలు మూడు వారాలపాటు జరిగాయి. వివిధ దేశాలకు చెందిన అందాలభామలు, స్పాన్సర్లు, ఇతర ప్రముఖులు వందల సంఖ్యలో ఇక్కడికి వచ్చారు. అంతకుముందు జీ–20 సదస్సు, రెండేళ్లకోసారి నిర్వహించే వింగ్స్ ఇండియా ఎగ్జిబిషన్, ఏటా జరిగే బయో ఏషియా సదస్సులతోపాటు మరెన్నో కీలక సమావేశాలకు భాగ్యనగరం ఆతిథ్యం ఇస్తోంది. వైద్య పర్యాటకంలో భాగంగా ఇతర దేశాల నుంచి చికిత్స కోసం రాష్ట్ర రాజధానికి వస్తున్నారు. వీటికితోడు డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు నగరం కేంద్రంగా మారింది. ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఇక్కడి హోటళ్లు, రిసార్టులలో వేడుకలు జరుపుకొనేందుకు ఆసక్తిచూపుతున్నారు. వీటన్నింటికి తోడు విదేశాల నుంచి ఐటీ కంపెనీల సీఈవోలు, క్లయింట్లు తరచుగా ఇక్కడి శాఖలను సందర్శించేందుకు వస్తుండటంతో కొన్నిసార్లు స్టార్ హోటళ్లలో గదులు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పలు హోటల్ గ్రూపులు విస్తరణకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

**కరోనా తర్వాత పెరిగిన ఆక్యుపెన్సీ**

కొవిడ్ సమయంలో తీవ్రంగా దెబ్బతిన్న ఆతిథ్య రంగం..ఆ తర్వాత వేగంగా కోలుకుంది. ప్రస్తుతం కొవిడ్‌కు ముందున్న స్థాయికి చేరుకుందని, 2023–24లో హైదరాబాద్‌లో హోటళ్ల ఆక్యుపెన్సీ 75.1 శాతం నమోదైందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో మరింత పుంజుకునే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నట్టు చెబుతున్నాయి.

**ఎక్కడెక్కడంటే..**

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 330 గదులతో హిల్టన్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌ను 2030కి సిద్ధం చేయాలని ఆ సంస్థ కార్యాచరణ సిద్ధంచేసింది. 2029 నాటికి రాడిసన్ కలెక్షన్ పేరుతో 300 గదులు, కోకాపేట నియోపొలిస్‌లో ఇంటర్ కాంటినెంటల్ 250 గదులను, శంకర్‌పల్లిలో వెల్‌కం హోటల్–ఐటీసీ నుంచి 150 గదులు, 2040 నాటికి విమానాశ్రయంలో తాజ్ వివాంటా 225 గదులు, బుద్వేల్‌లో జేడబ్ల్యూ మారియట్ 330 గదులు, శంషాబాద్‌లో 220 గదులు నిర్మించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అలాగే తుక్కుగూడ, మొయినాబాద్, శామీర్‌పేట, మోమిన్‌పేట, తుర్కపల్లి, తూప్రాన్ ప్రాంతాల్లో వివిధ సంస్థలు స్టార్ హోటళ్ల నిర్మాణానికి డెవలపర్లతో ఒప్పందాలు చేసుకుంటున్నాయని క్రెడాయ్ వర్గాలు 'ఈనాడు'కు తెలిపాయి. మరికొన్ని ఒప్పందాల దశలో ఉన్నాయని పేర్కొన్నాయి. హైదరాబాద్ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రస్తుతం నాలుగు వేల వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. ముంబయి, దిల్లీ, బెంగళూరు నగరాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువ. అందుకే ముఖ్యమైన సదస్సులు జరిగే రోజుల్లో గదులు దొరకని పరిస్థితి ఉంది. కొత్తగా విలాసవంతమైన (బిజినెస్ క్లాస్, మిడ్, లగ్జరీ) వసతులతో మరో ఐదు వేల గదులతో హోటళ్లు నిర్మించేందుకు 25 సంస్థలు డెవలపర్లతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. మూడు, నాలుగేళ్లలో వీటి నిర్మాణం పూర్తవుతుందని అంచనా వేస్తున్నాం.

## తక్కువ పంట కాలం.. అధిక దిగుబడి

హైదరాబాద్: తక్కువ పంట కాలంలో అధిక దిగుబడి ఇచ్చే వరి సాగు వైపు తెలంగాణ రైతులు మొగ్గుచూపుతున్నారు. క్రమక్రమంగా దొడ్డు ధాన్యం పండించే రైతుల సంఖ్య తగ్గుతుండగా, సన్నాలే ఎక్కువగా సాగుచేస్తున్నారు. యాసంగి సీజన్‌లో కూడా భారీ ఎత్తున సన్నాల సాగు చేయడం, పౌరసరఫరాల సంస్థకు ఏకంగా 23 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం విక్రయించడమే అందుకు తార్కాణం. ఈ పరిస్థితుల్లో రైతులకు ఉపయోగకరంగా ఉండేలా, తక్కువ పంట కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే సన్న రకం వరి వంగడాలను అభివృద్ధి చేస్తోంది ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం. రాష్ట్రంలోని ఆరు వరి పరిశోధన కేంద్రాల ద్వారా నిరంతరం వరి విత్తనాలపై పరిశోధనలు సాగిస్తూ... తెలంగాణ వాతావరణానికి అనువుగా ఉండే కొత్త వంగడాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. సాధారణంగా వరి పంట కాలం 130 నుంచి 140 రోజుల వరకు ఉంటుంది. 115 రోజుల నుంచి 125 రోజుల్లో పంట దిగుబడి వచ్చేలా కొత్త వంగడాలను అభివృద్ధి చేశారు.

**సాంబ మసూరికి ప్రత్యామ్నాయంగా...**

అత్యధికంగా సాగయ్యే సన్న రకాల్లో సాంబమసూరి (బీపీటీ%-%5204) ముందు వరుసలో ఉంటుంది. అయితే శాస్త్రవేత్తలు పలు ప్రత్యామ్నాయ రకాలను అభివృద్ధి చేశారు. బీపీటీ 5204 గింజ నాణ్యతతో 120%-%125 రోజుల పంట కాలంలో అధిక దిగుబడిని ఇచ్చేలా అభివృద్ధి చేసిన వంగడాలను రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ చంద్రమోహన్ 'సాక్షి'కి తెలిపారు. సిద్ధి (డబ్ల్యూజీఎల్%-%44) 2012 నుంచే అభివృద్ధి చేయగా, కొత్తగా కేఎన్ఎం %-%7715, కేఎన్ఎం 12472లను అభివృద్ధి చేశారు. ఇదే క్వాలిటీతో జేజీఎల్%-%28545, జేజీఎల్%-%33124, ఆర్‌డీఆర్%-%1200 రైతులకు ఆయా రైతు పరిశోధన కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

**జై శ్రీరాం వంటి ప్రైవేటు రకాలకు దీటుగా ..**

అతి సన్నరకం బియ్యం వచ్చే జైశ్రీరాం, చింటూ జైశ్రీరాం ప్రైవేట్ వెరైటీలకు బహిరంగ మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉంది. ఈ రకం బియ్యం కిలో రూ.70 నుంచి రూ. 80 వరకు పలుకుతోంది. కాగా ఇదే నాణ్యతతో వర్సిటీ శాస్త్రవేత్తలు జగిత్యాల వరి పరిశోధన కేంద్రంలో జేజీఎల్ %-%27356 రకాన్ని ఇప్పటికే అభివృద్ధి చేశారు.

# 54 ఉన్నత విద్యాసంస్థలకు గ్లోబల్ గుర్తింపు

న్యూఢిల్లీ

విద్యారంగంలో భారత్ మరో మైలురాయిని అందుకుంది. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్%–%2026లో మన దేశానికి చెందిన 54 ఉన్నత విద్యాసంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఈ రంగంలో ఇప్పటివరకు భారత్ అందుకున్న అతిపెద్ద గ్లోబల్ రికార్డు ఇది. లండన్‌కు చెందిన గ్లోబల్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనలిటిక్స్ సంస్థ క్వాక్వరెల్లీ సిమండ్స్ (క్యూఎస్) గురువారం విడుదల చేసిన వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్%–%2026 జాబితాలో ప్రపంచంలోని 1,500కి పైగా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఈ ర్యాంకింగ్ కోసం అకడెమిక్ ప్రతిష్ట, ఫ్యాకల్టీ%–%స్టూడెంట్ నిష్పత్తి, రీసెర్చ్ ప్రభావం, అంతర్జాతీయ విద్యార్థుల భాగస్వామ్యం, గ్రాడ్యుయేట్ల ఉద్యోగావకాశాలు వంటి తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.

**వరుసగా 14వ సంవత్సరం 'ఎంఐటీ'టాప్..**

అమెరికా కేంబ్రిడ్జిలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) ప్రపంచంలోని ఉత్తమ విశ్వవిద్యాలయంగా వరుసగా 14వ సంవత్సరం కూడా తొలి ర్యాంకు పొందింది. తరువాత.. ఇంపీరియల్ కాలేజ్ లండన్ రెండో స్థానంలో, అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మూడవ స్థానంలో ఉన్నాయి. జాబితాలో 192 విద్యాసంస్థలతో అత్యధిక ప్రాతినిధ్యం వహించే దేశంగా అమెరికా ఉంది. గత సంవత్సరం నుండి దాదాపు 500 విశ్వవిద్యాలయాలు తమ పనితీరును మెరుగుపరుచుకున్నాయి. వీటిలో మలేసియాలోని సన్‌వే యూనివర్సిటీ 120 స్థానాలకు పైగా తన ర్యాంకును మెరుగుపరుచుకుంది.

**భారత్‌లో ఐఐటీ-ఢిల్లీ టాప్..**

ఇక ఈ క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్న భారత్‌లోని 54 ఉన్నత విద్యాసంస్థల్లో 65.5 స్కోర్‌తో ఐఐటీ%–%ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 2025లో 150, 2024లో 197 ర్యాంకు నుంచి ఈ ఏడాది ప్రపంచంలో 123వ స్థానానికి చేరుకుంది.




అకడమిక్ రెప్యుటేషన్‌లో 142వ స్థానంలో, ఫ్యాకల్టీకి సైటేషన్స్‌లో 86వ స్థానంలో నిలిచింది. దేశంలోని ఇతర ఐఐటీలు, ప్రధాన వ ర్సిటీలూ ప్రభావవంతమైన ప్రదర్శన చేశాయి. ఐఐటీ హైదరాబాద్‌కు 664వ ర్యాంకు, వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ (విట్)కు 691వ ర్యాంకు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు 801%–%850 మధ్య ర్యాంకు, ఉస్మానియా యూనివర్సిటీ 1,201%–%1,400 మధ్య ర్యాంకులో నిలిచింది. అలాగే, ఐదు భారతీయ విశ్వవిద్యాలయాలు ఎంప్లాయర్ రెప్యుటేషన్ కోసం పోటీపడి ప్రపంచవ్యాప్తంగా టాప్%–%100లో స్థా నం సంపాదించాయి. అంతేకాక.. సగటున 43.7 స్కోరుతో 8 భారతీయ విద్యాసంస్థలు పరిశోధన ప్రభావం పరంగా సైటేషన్స్ ఫర్ ఫ్యాకల్టీలో టాప్%–%100లో స్థానం సంపాదించాయి. ఇక 2025లో ఉత్తమ భారతీయ విశ్వవిద్యాలయంగా ర్యాంకు పొంది గతేడాది 118వ స్థానంలో ఉన్న ఐఐటీ బాంబే, ఈ సంవత్సరం 129వ స్థానానికి పడిపోయింది. ఐఐటీ మద్రాస్ గతేడాదితో పోలిస్తే 47 స్థానాలు ఎగబాకి 180వ స్థానానికి చేరుకుంది. ఐఐటీ ఖరగ్‌పూర్ (215), ఐఐఎస్‌సీ బెంగళూరు (219), ఢిల్లీ వర్సిటీ (328).. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ (851%–%900), బిట్స్ పిలాని (668) వంటివి కూడా తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నాయి.

**ప్రపంచంలో భారత్‌కు 4వ స్థానం..**

ఇదిలా ఉంటే.. ఈ సంవత్సరం భారత్ నుంచి ఎనిమిది కొత్త విద్యాసంస్థలు మొదటిసారిగా ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. దీంతో జాబితాలో చోటు దక్కించుకున్న మొత్తం భారతీయ విద్యా సంస్థల సంఖ్య 54కి చేరుకుంది. అమెరికా (192), యూకే (90), చైనా (72) తర్వాత నాలుగో స్థానంలో భారత్ నిలిచింది. ఈ సంవత్సరం మరే దేశ విద్యా సంస్థలు కూడా ఇంత ఎక్కువ సంఖ్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోలేదు. ఇక ఈ ఏడాది ఎనిమిది కొత్త విద్యా సంస్థలకు ర్యాంకులతో భారత్ తొలిస్థానంలో ఉండగా.. జోర్డాన్, అజర్‌బైజాన్ దేశాలు ఆరు కొత్త సంస్థలతో రెండో స్థానంలో ఉన్నాయి.

**ప్రధాని, కేంద్రమంత్రి హర్షం..**

క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ%–%2026 ర్యాంకింగ్స్‌లో భారత్ సాధించిన మైలురాయిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు హర్షం వ్యక్తంచేశారు. ఈ ర్యాంకింగ్స్ మన విద్యా రంగానికి గొప్ప కీర్తిని తెస్తున్నాయని.. దేశ యువత ప్రయోజనం కోసం పరిశోధన, ఆవిష్కరణ, పర్యావరణ వ్యవస్థలను మరింతగా పెంచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ గురువారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా 'ఎక్స్'వేదికగా స్పందిస్తూ.. '2014లో కేవలం 11 భారత విద్యాసంస్థలు మాత్రమే ఈ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోగా, ఇప్పుడా సంఖ్య అయిదింతలు పెరిగి 54కి చేరింది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్దంలో అమలుచేసిన విద్యా సంస్కరణల ఫలితం. అలాగే, నూతన విద్యా విధానం (ఎన్‌పీఈ)%–%2020 వల్ల ఇది సాధ్యమైంది. రికార్డు స్థాయిలో 54 సంస్థలు ఆ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోవడం భారత విద్యావ్యవస్థలో సంభవించిన మార్పు, పురోగతికి నిదర్శనం. ఇది ఒక మార్పు మాత్రమే కాదు%–%ఒక విద్యా విప్లవం'అని తెలిపారు.

# టీవీలకు కనెక్ట్ అవుతున్నారు!

'ఓటీటీలో కొత్తగా ఏ సినిమాలు, వెబ్ సిరీస్ వచ్చాయో?'.. 'ఆ హీరో, హీరోయిన్ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నా'.. ఎవరి నోట విన్నా ఇప్పుడు ఇవే మాటలు. ఇంటర్నెట్‌తో పనిచేసే కనెక్టెడ్ టీవీ ఉంటే చాలు.. ఎంచక్కా ఇంట్లో కూర్చుని నచ్చిన సినిమాను, సిరీస్‌ను తమకు అనుకూలమైన సమయంలో ఆస్వాదిస్తున్నారు. ఈ కనెక్టెడ్ టీవీలు ఇప్పుడు పల్లెలకూ విస్తరిస్తున్నాయి. 2025 జనవరి%–%మార్చిలో కొత్తగా 3.5 కోట్ల కనెక్టెడ్ టీవీ వ్యూయర్లు పెరిగారని కాంటార్ మీడియా కంపాస్ నివేదిక వెల్లడించింది. ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఇప్పుడు కంటెంట్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడుతున్నారట.

ఇంటర్నెట్ విస్తృతి మనదేశంలో కేవలం స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగేందుకే పరిమితం కాలేదు. కనెక్టెడ్ టీవీల జోరుకూ దోహద పడుతోంది. దాంతో సంప్రదాయ టీవీ వీక్షణ నుంచి డిజిటల్ వైపు జనం మళ్లుతున్నారు. దేశవ్యాప్తంగా మూడు నెలల్లోనే కనెక్టెడ్ టీవీ వీక్షకులు కొత్తగా 3.5 కోట్ల మంది తోడవడమే దీనికున్న క్రేజుకు నిదర్శనం. యువ వీక్షకులు సంఖ్య అంతకంతకూ పెరుగుతుండడం, ఓవర్ ద టాప్ (ఓటీటీ) జోరు, టెలికం కంపెనీల చవక బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్స్, స్మార్ట్ టీవీలు అందుబాటు ధరలో లభించడం.. వెరసి కనెక్టెడ్ టీవీల సంఖ్య దేశంలో దూసుకుపోతోంది.

తీరిక సమయంలో చూసేస్తున్నారు

అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, ఆహా, జియో హాట్‌స్టార్ వంటి ఓటీటీ యాప్స్ ద్వారా ఆన్%–%డిమాండ్ కంటెంట్‌ను ఆస్వాదించేందుకు కనెక్టెడ్ టీవీ వీలు కల్పిస్తుంది. ఇంటర్నెట్ ఆధారిత కనెక్టెడ్ టీవీల్లో వీక్షకులు తమకు వీలున్న సమయంలో నచ్చిన కంటెంట్‌ను వీక్షించే సౌలభ్యం ఉంటుంది. భారత్‌లో పూర్తి డిజిటల్ టీవీ వీక్షకులు 23 శాతం ఉన్నారు. సంప్రదాయ టీవీకి వీరు దూరం.

కేబుల్, ఉపగ్రహం, ఓవర్ ద ఎయిర్ సిగ్నల్స్ ద్వారా నిర్దిష్ట సమయం ప్రకారం ప్రసారమయ్యే కార్యక్రమాల వీక్షణకే సంప్రదాయ టీవీ పరిమితం అవుతుంది. 58% మంది భారతీయులు ఇప్పటికీ ప్రతి నెలా సంప్రదాయ టీవీ వీక్షణపై ఆధారపడుతున్నారు. పాత తరం జనాభాలో సంప్రదాయ టీవీకి ఇప్పటికీ ప్రజాదరణ కొనసాగుతోంది.

**యువతరం డిజిటల్‌కు..**

మీడియా ప్రాధాన్యతలలో తరాలనుబట్టి అంతరం స్పష్టంగా కనిపిస్తోంది. 15%–%34 సంవత్సరాల వయస్సు గలవారిలో.. అంటే జనరేషన్ జెడ్ (13%–%28 ఏళ్ల మధ్య ఉన్నవారు), యంగ్ మిలీనియల్స్ (29%–%34 ఏళ్ల మధ్య ఉన్నవారు) డిజిటల్, ఓటీటీని 55%, సోషల్ మీడియాను 57% మంది ఇష్టపడుతున్నారు.

45 ఏళ్లకుపైగా వయసున్న వారిలో 44% మంది ఇంటర్నెట్ ఆధారిత ఇతర కార్యక్రమాల కంటే సంప్రదాయ టీవీ వీక్షణకే మొగ్గు చూపుతున్నారు. కుటుంబంతో కలిసి చూడగలిగే ఆరోగ్యకర షోలను లక్ష్యంగా చేసుకునే వీడియో స్ట్రీమింగ్ కంపెనీల కంటెంట్, మార్కెటింగ్ వ్యూహాలను పట్టణ ప్రాంతాల్లో కనెక్టెడ్ టీవీ సెట్ల పెరుగుదల ప్రభావితం చేస్తోంది.

**గ్రామీణ భారతం హవా**

గ్రామీణ వాసులు సంప్రదాయ టీవీనే చూస్తున్నారనుకుంటే పొరపాటే. గ్రామీణ భారతం ఒక మీడియా పవర్‌హౌస్‌గా అవతరించింది. పాత అంచనాలను బద్దలు కొడుతూ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ వీక్షకులు 74%, సంప్రదాయ వీక్షకులు 75% ఉన్నారు. కనెక్టెడ్ టీవీ మెట్రోలకే పరిమితం కాలేదని.. పట్టణ, గ్రామీణ ప్రేక్షకులను సమానంగా చేరుకుంటోందని కాంటార్ నివేదిక స్పష్టం చేసింది. ఇక ప్రకటనల విషయానికొస్తే విభిన్న ప్రేక్షకులను వేర్వేరు సందేశాలతో చేరుకోవడానికి కనెక్టెడ్ టీవీ ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని వినోద పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. కుటుంబ సమేతంగా ఈ కనెక్టెడ్ టీవీలో సినిమాలూ, వెబ్ సిరీస్‌లూ చూడటం కూడా పెరిగింది. ముఖ్యంగా పండుగలు, సెలవు రోజుల్లో కనెక్టెడ్ టీవీ గ్రామీణ ప్రాంతాల్లోనూ వినోద కేంద్రంగా మారిందని వారు అంటున్నారు.

# సైనిక చర్యపై రెండు వారాల్లో ట్రంప్ నిర్ణయం

వాషింగ్టన్

ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఈ యుద్ధంలోకి అగ్రరాజ్యం అమెరికా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. అణు కార్యక్రమాన్ని బూచిగా చూపి ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో రెండు వారాల్లోపు అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వాషింగ్టన్, టెహ్రాన్ (%వష్ట్రతీుఅ%)ల మధ్య మాటల దాడి పెరిగిన క్రమంలో ఈ ప్రకటన వెలువడింది. ఇరాన్‌తో త్వరలో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయా, లేవా అనే అంశాన్ని బట్టి అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు.

**ఆర్థిక మాంద్యం అంచున రష్యా..!**

ఇరాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే ట్రంప్ సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ దేశం అణ్వాయుధం సంపాదించకుండా నిరోధించడమే అధ్యక్షుడి తొలి ప్రాధాన్యమని ఆమె అన్నారు. ఇరుదేశాల మధ్య ఒప్పందం అనేది టెహ్రాన్ యురేనియం సుసంపన్నతను నిషేధించడం, అణ్వాయుధాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని తగ్గించడంపైనే ఉంటుందన్నారు. అధ్యక్షుడు ట్రంప్ ఎల్లప్పుడూ దౌత్యపరమైన పరిష్కారం కోసమే ఆలోచిస్తారని, ఆయన ప్రధాన శాంతికర్త అని ఆమె పేర్కొన్నారు. ఆయన బలం ద్వారా శాంతిని నెలకొల్పే అధ్యక్షుడని, ఏ సమస్యకైనా దౌత్య పరిష్కారం ఉంటే దాన్నే ఆయన ఎంచుకుంటారని కరోలిన్ లీవిట్ అన్నారు. అయితే అవసరమైన సమయంలో ఆయన తన బలాన్ని ఉపయోగించేందుకు భయపడరని తెలిపారు. ఇరాన్‌పై ప్రత్యక్ష దాడి ప్రణాళికలకు ట్రంప్ మద్దతు తెలిపినప్పటికీ ఇంకా తుది ఉత్తర్వులు ఇవ్వలేదని మీడియాలో కథనాలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రకారం.. తదుపరి దశలను నిర్ణయించే ముందు టెహ్రాన్ అణు కార్యక్రమం ఆపుతుందో లేదోనని ట్రంప్ వేచిచూస్తున్నట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇరాన్‌పై



ప్రత్యక్ష దాడికి సంబంధించి ఇంతకుముందు ఎదురైన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. తాను దాడి చేయమని నిర్ణయం తీసుకోవచ్చు.. తీసుకోకపోవచ్చు అని సమాధానమిచ్చారు. వచ్చే వారం చాలా కీలకమైనదని పేర్కొన్నారు. పెద్ద నిర్ణయాలు ఉండొచ్చన్నారు. మరోవైపు అమెరికా సైనిక చర్య వార్తలు వచ్చిన వెంటనే రష్యా స్పందించింది. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా సైనిక జోక్యానికి దిగడం సరికాదని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. దీనిపై ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. టెహ్రాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాము అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుంటే.. వాళ్లు మాత్రం అమాయకులే లక్ష్యంగా ఆసుపత్రులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎయిరిండియా బ్లాక్‌బాక్స్ విదేశాలకు..

అహ్మదాబాద్:

ఎయిరిండియా విమానానికి గుజరాత్‌లో వారం క్రితం జరిగిన ఘోర ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు కీలకమైన బ్లాక్‌బాక్సును విదేశాలకు పంపించనున్నారు. అహ్మదాబాద్–లండన్ (ఏఐ–171) లోహవిహంగం విమానాశ్రయం చెంతనే కుప్పకూలిన సంగతి తెలిసిందే. చివరి క్షణాల్లో ఏం జరిగిందో తెలియడానికి బ్లాక్‌బాక్సులోని వివరాలే ప్రధాన ఆధారం. ప్రమాదం అనంతరం అది లభ్యమైనా కొంత దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీనిలో ఉన్న సమాచారం రాబట్టేందుకు వాషింగ్టన్ డీసీలో ఉన్న అమెరికా 'జాతీయ రవాణా భద్రతా బోర్డు'కు పంపే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడకు పంపాలనేది 'విమాన ప్రమాదాల దర్యాప్తు మండలి' (ఏఏఐబీ) నిర్ణయిస్తుంది. ప్రమాదానికి గురైన ఈ తరహా విమానాల్లో రెండేసి బ్లాక్‌బాక్సులు ఉంటాయని, ఏఐ–171లో రెండింటినీ స్వాధీనం చేసుకున్నామని పౌర విమానయాన మంత్రిత్వశాఖ వెల్లడించింది. విమాన శకలాలు, తోకభాగం ఇంకా అక్కడే ఉన్నాయి. సహ పైలట్ క్లైవ్ కుందర్ అంత్యక్రియలు అహ్మదాబాద్‌లో పూర్తయ్యాయి.

**215 మృతదేహాల గుర్తింపు**

విమాన ప్రమాదంలో చనిపోయిన 270 మందిలో ఇంతవరకు 215 మృతదేహాలను గుర్తించారు. 198 మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. గురువారం ఉదయం నాటికి 215 మంది మృతుల వివరాలను డీఎన్‌యే పరీక్షల ద్వారా గుర్తుపట్టగలిగారు. 149 మంది భారతీయులు, 32 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ వాసులు, ఒక కెనడా పౌరుడి వివరాలు వారి రక్తసంబంధీకుల డీఎన్‌యే నమూనాలతో సరిపోలాయి. మిగిలిన 9 మంది.. ఈ విమానం ఓ హాస్టల్ భవంతిని ఢీకొట్టినప్పుడు ప్రాణాలు కోల్పోయినవారు. అహ్మదాబాద్ విమానాశ్రయం చుట్టుపక్కల.. భవనాల ఎత్తుపరమైన నిబంధనల ఉల్లంఘన ఏదైనా జరిగిందా అని తెలుసుకునేందుకు సర్వే నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ విమానాశ్రయం సమీపంలో లోహ విహంగాలను పక్షులు ఢీకొన్న ఘటనలు 2018 జనవరి– 2023 అక్టోబరు మధ్య 319 ఉన్నాయని ఓ నివేదిక తేల్చింది. దిల్లీ (710), ముంబయి (352) తర్వాత ఇదే అధికం.

**వెనక్కు మళ్లిన విమానాలు**

దిల్లీ నుంచి వియత్నాంలోని హో చి మిన్ సిటీకి వెళ్లాల్సిన ఎయిరిండియా (ఏఐ388) విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా వెనక్కి వచ్చేసింది. దీనిలో 130 మంది ప్రయాణికులను వేరే విమానంలో, వేరే సిబ్బందితో వీరిని పంపిస్తామని ఎయిరిండియా తెలిపింది. దిల్లీ నుంచి లేహ్‌కు బయల్దేరిన ఏ 320 ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రెండు గంటల ప్రయాణం తర్వాత ఇది వెనక్కి వచ్చేసింది. ప్రయాణికుల్ని వేరే విమానంలో పంపించి, ఘటనపై విచారణ చేపట్టారు. విమానాల్లో భద్రత చర్యలు, ప్రయాణికుల సదుపాయాలు, విమానయాన సంస్థల పనితీరుపై పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు దిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

## అమెరికా విద్యార్థి వీసాల జారీ మళ్లీ షురూ




వాషింగ్టన్, దిల్లీ

అమెరికా చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం శుభవార్త చెప్పింది. ట్రంప్ సర్కారు మే నెలాఖరులో తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాల తనిఖీ (సోషల్ వెట్టింగ్) తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ సమీక్షకు దరఖాస్తుదారులు తమ ఖాతాలను అన్‌లాక్ చేయాల్సి ఉంటుందంటూ అమెరికా విదేశాంగ శాఖ తాజా మార్గదర్శకాలు విడుదల చేసింది. "విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను మా అధికారులు క్షుణ్నంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ ఖాతాలకు 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి. దీనికి వారు నిరాకరిస్తే దరఖాస్తులను తిరస్కరిస్తాం. అధికారుల పరిశీలనకు అంగీకరించడం లేదంటే వారి ఆన్‌లైన్ కార్యాకలాపాలను దాచేందుకు ప్రయత్నిస్తున్నారని అనేందుకు అది సంకేతం కావచ్చు" అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ లెక్కన అమెరికాకు ప్రతికూలంగా భావించే పోస్టులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే దరఖాస్తుదారులకు విద్యార్థి వీసాలు మంజూరుచేసి, అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతిస్తారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తగిన ఏర్పాట్లు చేసుకునేలా అమెరికన్ కాన్సులేట్లలో వీసా ఇంటర్వ్యూలకు అపాయింట్‌మెంట్ల పునఃప్రారంభానికి ప్రపంచవ్యాప్తంగా పలువురు విద్యార్థులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. విదేశీయులు 15 శాతం కంటే తక్కువ ఉన్న విద్యాసంస్థల్లో చేరాలనుకునే విద్యార్థులకు వీసాల జారీలో ప్రాధాన్యం ఇవ్వాలని అమెరికా విదేశాంగ శాఖ కాన్సులేట్లకు సూచించినట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

**వీసా జారీ తర్వాత కూడా పర్యవేక్షణ కొనసాగింపు: ఎంబసీ**

విద్యార్థులు అమెరికన్ వీసాను ఓ ప్రత్యేక సదుపాయంగా మాత్రమే భావించాలని, హక్కుగా అనుకోవద్దని దిల్లీలోని యూఎస్ ఎంబసీ గురువారం పేర్కొంది. విద్యార్థి వీసా జారీ తర్వాత కూడా ప్రభుత్వ పర్యవేక్షణ ఆగదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు వీసాను రద్దు చేయవచ్చని స్పష్టం చేసింది. విద్యార్థి వీసా లేదా పర్యాటక వీసాపై అమెరికాలో ఉన్నపుడు అక్రమ మాదకద్రవ్యాలు వినియోగించడం, స్థానిక చట్టాలను ఉల్లంఘించడం చేస్తే భవిష్యత్తులో వీసా అర్హత కోల్పోతారని హెచ్చరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను రాయబార కార్యాలయ 'ఎక్స్' హ్యాండిల్‌లో షేర్ చేశారు. చట్టబద్ధంగా అమెరికాలో పర్యటించేవారిని స్వాగతిస్తామని.. అక్రమ ప్రవేశాలు, వీసాల దుర్వినియోగాన్ని సహించబోమని అమెరికన్ ఎంబసీ ఇదివరకే ఓ ప్రకటన జారీ చేసింది.

## ఇజ్రాయెల్ నుంచి భారత పౌరుల తరలింపు కోసం..

## ఆపరేషన్ సింధు

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ నుంచి విద్యార్థులు, పౌరులను సురక్షితంగా భారత్ తరలించింది. అలాగే 'ఆపరేషన్ సింధు' కింద ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలించేందుకు భారత్ సిద్ధమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని తెలిపింది. కాగా, ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు హెూల్డ్ లో ఉంచడం సరికాదు

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమును అమలు చేసే ప్రక్రియ ను జాప్యం చేయడం సరికాదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని వారిని నమ్మబలికి రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తులు చేసుకోమని జూన్ రెండవ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ మంజూరు పత్రాలు ఇస్తామని ప్రకటించారని అది నమ్మిన యువత రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల ఇరవై మూడు వేల మంది దరఖాస్తు చేసుకున్నారని కానీ ఏ ఒక్కరికి కూడా ఇంతవరకు మంజూరు పత్రాలుఇచ్చిన పాపాన పోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ వచ్చి సుమారు 18 నెలలు కావస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం ఇంతవరకు సంపూర్తిగా అమలు చేయలేదని రైతుల రుణమాఫీ మొదలుకొని రాజీవ్ యువ వికాసం వరకు అన్ని పథకాలు అసంపూర్తిగానే ఉన్నాయని ముఖ్యంగా రాజీవ్ యువ వికాసం పై యువత ఎన్నో ఆశలు పెట్టుకున్నారని రాజీవ్ యువ వికాసానికి వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 6 లక్షల కు పైగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి అని సంక్షేమ శాఖల అధికారులు చెబుతున్నారని, అయితే బీసీలకు సంబంధించి ఒక లక్ష యాభై వేల యూనిట్లు లక్ష్యం కాగా దరఖాస్తులు ఎనిమిది లక్షల పైగా వచ్చాయని అలాగా ఎస్సీలకు సంబంధించిన లక్ష్యం ఒక లక్ష 44 వేల యూనిట్ లు కాగా దరఖాస్తులు నాలుగు లక్షలకు పైగా వచ్చాయని అయితే ఒక లక్ష రూపాయల వరకు యూనిట్ ధర తగ్గించుకోవాలని ప్రభుత్వం సూచించినప్పటికీ స్పందన రాకపోవడంతో ఈ పథకాన్ని హెూల్డ్ లో ఉంచాలని జిల్లా కలెక్టర్లకు సర్కారు చెప్పినట్లు సమాచారం ఉన్నదని దీంతోఈ స్కీము అమలులో జాప్యం చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం పూన:పరిశీలన చేసి అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని



ఆయన ప్రభుత్వాన్ని కోరారు

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు లి అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు ఖమ్మంకాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూరాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంల జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ధర్మబిక్షం



**జనగామ రూరల్/ అక్షర రేఖ)జూన్:19** అడవికేశపుర్ గ్రామ పరిధిలో గతంలో పారిశుధ్య కార్మికులు అయిన ముప్పిడి చంద్రయ్య భార్య మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం 5000/- అందజేసిన ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా మాజీ కార్యదర్శి సీపీఎం జిల్లా నాయకులు ధర్మబిక్షం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పేద బడుగు బలహీనర్గాల ప్రజలకు ఎప్పుడు కష్ట సుఖాలను పంచుకునే ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఆదు కొని వారి రక్షణ కోసం న్యాయ పోరాటం చేస్తా అని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ నాయకులు కొడిమల ప్రభాకర్ ఉత్కూరి సారయ్య గుడురు కర్ణకర్ బానొత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో నియోజక అభివృద్ధి కి అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ కే హైమావతి సమీక్ష నిర్వహించినారు.

**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి.** హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఇంజనీరింగ్ శాఖలైన అర్ అండ్ బి, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, నీటిపారుదల, మరియు మున్సిపల్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....హుస్నాబాద్ నియోజకవర్గం మరియు పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గూర్చి ఎలాంటి ప్రోగ్రెస్ లో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ అయిన పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు. రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ఇతరత్ర పనులు పురోగతి ఉంచేలా ఇంజనీరింగ్ ఏజెన్సీ మరియు కాంట్రాక్టర్ లది పూర్తి బాధ్యతనీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాలంలోపూ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలి. ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. పనుల్లో రోజు వారి ప్రోగ్రెస్ కనిపించాలని




సూచించారు. గౌరవెల్లి రిజర్వాయర్ దాదాపు 90% పనులు పూర్తి కెనాల్ మరియు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ దాదాపూ భూ సేకరణ పనుల్లో వేగం పెంచాలని భూ సేకరణ పూర్తయిన వాటికి టెండర్ లు పిలిచి పనులు మొదలయ్యేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్.నజీరుద్దిన్ పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** కూసుమంచి మండలం,కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్.నజీరుద్దీన్ ఇటీవల ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు ఆపరేషన్ చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## లోక్ సభ లో ప్రతిపక్ష నాయకులు

గౌ. శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి

**అక్షర రేఖ జూన్ 19 (చేర్యాల ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ గారి 55 వ బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి పట్టణ నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బావిభారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఎంతో కృషి చేశారు :కొమ్మూరి

**జనగామ జిల్లా/ అక్షర రేఖ)జూన్:19** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు...ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసి, దేశంలో అనేక సంస్కరణలు చేసి దేశం ఈరోజు ఒక గొప్ప స్థాయి లో ఉంది అంటే ఆది కేవలం రాహుల్ గాంధీ కుటుంబం అని చెప్పక తప్పదు.. అలాంటి కుటుంబ నేపథ్యంలో జన్మించిన రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది అని అన్నారు. రాహుల్ గాంధీ అంటే ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ నాయకులకు ఒక మార్గదర్శకులు ,దేశం కోసం భారత్ జోడో యాత్ర మొదట కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో చూసి వారికి ఎన్ని సమస్యలు ఉన్నాయో తెలుసుకొని దేశంలో కుల గణన ,జన గణన చేసి దేశంలో అందరికీ సామాజిక న్యాయం ,ఆర్థిక, విద్య అందరికీ అందే విధంగా కృషిచేసి దేశాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరి గోడు ప్రత్యక్షంగా తెలుసుకున్న మహానేత శ్రీ రాహుల్ గాంధీ అని అన్నారు. భావితరాలకు కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో భవిష్యత్తులో దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ యాదవ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాల్ రాజు గౌడ్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్ , గాదెపాక రాం చందర్,ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్ బన్సీ నాయక్, బోట్ల నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సమ్మయ్య, బక్క శ్రీనివాస్, అజారుద్దీన్, పాముకుంట్ల మధు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు వంగాల కళ్యాణి,మున్నీ బేగం , జనగామ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,అండాలు, భాగ్య ,మున్సిపల్ వివిధ వార్డు అధ్యక్షులు కందడి సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, మల్లారెడ్డి ,మల్లోజు గిరి, కమలుద్దీన్ ,సిద్ధులు ,భూష పర్వతాలు ,సోమయ్య ,మధు, హర్షద్ ,మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు తుపాకుల రాములు, బృంగి భాస్కర్,సాదం మధు , ఇస్మాయిల్,కె రవి ,ముక్కెర యాదగిరి ,ఎండి రహీం, మోర్తాల ప్రభాకర్, బాల్దే సుధాకర్,సలీం ,పిడుగు రమేష్, రఘు,బిర్రు సత్యనారాయణ ,అరవింద్, రాజు, శీను,రాజేష్, నర్సింహులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** ఖమ్మం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ మరియు ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఖమ్మం మరియు కొప్పుల. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లోక్ సభ పక్షనేత, ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ఎం ఎల్ సి లు పొట్ల.నాగేశ్వరరావు మరియు బాలసాని లక్ష్మీనారాయణ, అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...





**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 19(అక్షర రేఖా న్యూస్):** గురువారం కలెక్టర్ టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టుటకు చైతన్యపరచాలని, సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను నిబంధనల మేరకు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు.

## పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరిశు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,



పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** నూతనంగా తెలంగాణ రాష్ట్ర క్రీడలు,పశు సంవర్ధక శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా ఖమ్మం జిల్లాకి విచ్చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు వాకిటి శ్రీహర ఖమ్మం ప్రజా భవన్ వద్ద రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.

**జనగామ జిల్లా/( అక్షర రేఖ)జూన్ 19** కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) సన్న బియ్యం బి ఎల్ ఓ లకు శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవెన్యూ)తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను



వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయి లో పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్ లో ఆధారాలు లేనట్లయితే నోటీసు ఇచ్చి సంజాయిషీ ఇస్తూ పరిష్కరించాలన్నారు. సాదాబై నామా, అసైన్డ్ లండ్ లను దశల వారీగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసి నివేదిక అందించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బి ఎల్ వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలన ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి ఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డిఎం హతిరామ్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి




**రాయికల్ అక్షర రేఖ** రిరాయికల్ పట్టణంలో ప్రజల ఇండ్ల నుండి చెత్త సేకరణ చెయ్యడం లేదు దాంతో ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు పురపాలక సంఘం కమీషనర్ కు పిర్యాదు చేశారు, రానున్న వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండ ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని,నీరు నిల్వ ఉండే ప్రాంతాలని గుర్తించి దోమలు వ్యాప్తి పెరగకుండా చూడాలని అన్నారు గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆరు ఆటోలు,రెండు ట్రాక్టర్ లు కొనుగోలు చేసి స్వచ్ సర్వేక్షన్ లో రాయికల్ పట్టణంకు అవార్డులు కూడా వచ్చాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణం ఆపరిశుభ్రతకు గురవుతున్నాయని ఇకనైన ,అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,కార్యదర్శి మహేష్ గౌడ్ తాజా మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,మరంపల్లి సాయి కుమార్,కన్నాక మహేందర్,శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, గ్రామ విపిఓ తో కలసి నారాయణరావుపేట మండల కేంద్రాన్ని సందర్శించారు

**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి.** గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్




సెల్ జాతీయ హెల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం పనిచేస్తుంది

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

జావీద్ బేగ్ లిలి



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధి సామాజిక న్యాయం కోసం పాటుపడే నాయకులని, కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు రాహుల్ గాంధీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టారని ఆయన అన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను మతాలు వారిగా కులాల వారిగా విభజించి పరిపాలిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల ఐకమత్యం కోసం పాటుపడుతుందని, దేశ సమగ్రతను కాపాడడానికి సెక్యులర్ విధానాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజద్ ఆలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజి కౌన్సిలర్ పోలగాని బాలు గౌడ్ , జాఫర్ బేగ్, సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మంద కృష్ణ మాదిగ కి అభినందనల వెల్లువ

మందకృష్ణకి పద్మశ్రీ రావడం సంతోషకరం: గుత్తికొండ కిరణ్,బొడ్డు వెంకన్న



**ఉప్పల్ (అక్షర రేఖ) జూన్: 19** మాదిగల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థను స్థాపించి, 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సి విభజన చట్టాన్ని సాధించిన మందకృష్ణ మాదిగ అసలైన ప్రజా నాయకుడని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొనియాడారు. మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు దక్కిన నేపథ్యంలో నాగోల్ లోని శుభం ఫంక్షన్ హాల్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల విభజన కోసం పోరాడుతూనే, మరోవైపు బీసీలు బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటాలు చేశారని, దివ్యాంగుల కోసం ప్రభుత్వ పథకాలు అందలని నిరంతరం పోరాటం చేశారని కొనియారారు. దివ్యాంగులకు పెద్దదిక్కుగా నిలవడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఆశాభావం వ్యక్తమ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల రాష్ట్ర సమితి అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, నాయకులు బొడ్డు వెంకన్న, జగన్, నాగరాజు, యశోద, ఉమారాణి, కళాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తెలుగుదేశం మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ.

**బోనకల్ అక్షర రేఖ న్యూస్ తెలుగుదేశం పార్టీ** వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజ ముఖ్యమంత్రివర్యులు, విశ్వ విఖ్యత నటసార్వ భౌమ, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో ఈనెల 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి టిటిడి మెంబర్ నన్నూరి నర్సిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ



నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని, పార్టీ కార్యాలయంలో నుండి బైక్ ర్యాలీ గా రాయాన్నపేటకు చేరుకోవాలని అన్నారు ఈ సమావేశంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి లేకపోవడం బాధాకరం

**అక్షర రేఖా సూర్యాపేట ప్రతినిధి** యాదవులకు తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి లేకపోవడం బాధాకరమని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యాదవ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ ఆత్మగౌరవ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో యాదవ మంత్రులు లేకుండా ప్రభుత్వాలు లేవని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో 28 లక్షల జనాభా ఉన్న మంత్రి పదవి ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏమైందని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు పని చేస్తారని హెచ్చరించారు. యాదవులకు గొర్రెల పంపిణీ పథకం ఏమైందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని నామినేటెడ్ పోస్టులు, మంత్రి పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడింగ్



గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు మేకల కృష్ణ, అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తగుల జనార్ధన్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు సుంకరబోయిన వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ గుడ్డేటి సైదులు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, బడుగుల సైదులు యాదవ్, కంచుగట్ల జానయ్య యాదవ్, నాగార్జున యాదవ్, సైదులు యాదవ్, కాసం రాము యాదవ్, ఉగ్గం నగేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పండ్ల పంపిణీ



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యా పేట: కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భావి భారత ప్రధాని, ఏఐ సి సి నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని గురువారం గాయత్రి నర్సింగ్ హోమ్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడోయాత్ర చేసి దేశంలో ఉన్న ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారని అన్నారు. దేశంలో కులగణన ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజానీకి న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారని చెప్పారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలి రిజర్వేషన్ కల్పించొద్దని, ధోరణితో వ్యవహరించడంతో 64 ఎంపీ సీట్లను కోల్పోయిందని, రాహుల్ గాంధీ జోడయాత్ర చేపట్టడం ద్వారా 50 నుంచి కాంగ్రెస్ పార్టీకి 100 ఎంపీ సీట్లు పెరిగాయని అన్నారు. బిజెపి కులాలకు వ్యతిరేకమని మండల కమిషన్ కల్పించిన ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు బిజెపి వ్యతిరేకించి ఆనాటి వీపీ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీలకు సామాజిక న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ సూచన మేరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్సీలకు, మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం ప్రాతిపదికన పదవులు కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయమని దేశవ్యాప్తంగా ఎన్నో జాతీయ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోని చేపట్టారని గుర్తు చేశారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఊరగాయత్రి, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా..



భారత్ జోడో యాత్రతో యావత్ భారత జాతిని జాగృతం చేసుకుంటూ పార్టీకి పునరుత్తేజం తెచ్చిన..ప్రియతమ నేత..సమైక్య భారత స్వాప్నికుడు,భావి భారత ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** రాయల నాగేశ్వరరావు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్.

## జిల్లాలో ఉన్న టెక్ టీమ్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల ఈడార్ అప్లికేషన్ గురించి అవగాహన కల్పించిన జిల్లా నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ టీమ్ మేనేజర్స్ రవితేజ మరియు సుజాత



**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి.** రోడ్డు ప్రమాద బాధితులకు 1,50,000 వరకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్, (ఐరాడ్) ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఈడార్) ఎలక్ట్రానిక్ డాటా ఆక్సిడెంట్ రిపోర్ట్ రోడ్డు ప్రమాదాల మరియు వివరణాత్మక నమోదులు 1 నుండి -20 వరకు అన్ని పోలీస్ స్టేషన్ల టెక్ టీం/ ఇబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఆసుపత్రిలలో నగదు రహిత చికిత్స మరియు మరియు రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి బీమా క్లెయిమ్‌లను అందించడానికి ఈ ఫారమ్‌లు ఉపయోగపడతాయి. ఈ ఫార్మ్ ఎలా ఫిలప్ చేయాలి బాధితులకు ఎలా న్యాయం చేయాలి నగదు రహిత చికిత్స మరియు బీమా క్లైమ్ గురించి టెక్ టీమ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, కుమార్ మురళి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, జిల్లాలో ఉన్న టెక్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా టీమ్ మేనేజర్స్ రవితేజ మరియు సుజాత పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినందుకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారు అభినందించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

(జూన్ 21వ తారీకు) పురస్కరించుకుని



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** స్థానిక ఎం ఎస్ ఆర్ సెంట్రల్ స్కూల్లో విశ్వహిందూ పరిషత్ మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్కూల్ యాజమాన్యం వారి సౌజన్యంతో యోగ కార్యక్రమంలో నిర్వహించి యోగాసనాలు మరియు సూర్య నమస్కారాలు విద్యార్థులతో చేయించడం జరిగింది. అనంతరం విశ్వహిందూ పరిషత్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు మనస్సును శరీరాన్ని ఏకాగ్రతతో ఉంచుకుంటే చదువుల్లో మరియు జీవితంలో ఎంతో ఉన్నత స్థానానికి ఎదగడానికి యోగ ఒక సాధనంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో లి%మీా=% సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపల్ , యోగా మాస్టర్ మరియు స్టాప్ తో పాటు సూర్యాపేట పట్టణ వి హెచ్ పి ఉపాధ్యక్షులు బైరు విజయకృష్ణ మరియు సూర్యపేట పట్టణ బజరంగ్ దళ్ సంయోజక్ పున్నం సందీప్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

:అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 19(అక్షర రేఖా న్యూస్):** గురువారం శివంపేట్, నవాబ్ పేట గ్రామం, తూప్రాన్, శంకరంపేట వెంకటాపూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ నగేష్ .సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను అదనపు కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్, డి. టి పాల్గొన్నారు.

# ఉద్యోగం ఇచ్చేవాడు మనకు డబ్బులు ఇస్తాడు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతాడు అది గమనించి అప్రమతంగా ఉండాలన్నారు

:జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూన్ 19(అక్షర రేఖా న్యూస్):** గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ కు సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం అని చేపి బ్యాంక్ అకౌంట్ వివరాలు అడుగితే చెప్పకూడదు. ఎందుకంటే బ్యాంక్ అధికారులు ఎప్పుడు మీ సమాచారాన్ని కాల్ చేసి అడగరు. అనుమానం వస్తే బ్యాంకు వెళ్ళండి. తెలియని నెంబరు నుండి మీ యొక్క డిటైల్స్ ఆయనవని మీ యొక్క మొబైల్ నెంబర్ కి ద్వారా అప్డేట్ లింక్స్ లేదా ద్వారా ఫైల్స్ పంపిస్తారు. అప్పుడు అవి ఓపెన్ చేసి మన బ్యాంక్ డీటెయిల్స్ చేస్తే మన అకౌంట్ కాళి అవుతుంది. బ్యాంక్ అధికారులు మీ డీటెయిల్స్ అప్డై చేసుకోమని లింక్స్ కానీ ఫైల్స్ కానీ పంపించరు. సైబర్ నేరగాళ్లు మీ దగ్గరి స్నేహితులు, బంధువులు, సహుద్యోగులు వారి ఫోటోలను ఫేస్బుక్ లేదా ఇన్ స్టాగ్రామ్ డిపి గా వాడి ఫోన్ చేసి డబ్బులు అవసరమని తొందర పెడతారు. డబ్బులు పంపేముందు ఫోన్ చేసి ధృవీకరించండి. పార్ట్ టైమ్ జాబ్ పేరుతో మోసగాళ్లు %వామీ%/ సోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగ అవకాశాలను చూపించి డబ్బును, వ్యక్తిగత సమాచారమును దోచుకుంటారు. అర్హతలు లేదా ఇంటర్వ్యూలు అవసరం లేని ఉద్యోగ ఆఫర్లను గుడ్డిగా నమ్మకూడదు. సైబర్ నేరగాళ్లు నకిలీ ట్రేడింగ్ వెబ్ సైట్ లేదా యాప్ సృష్టించి మన పెట్టుబడికి ఎక్కువ లాభాలు చూపించి మోసం చేస్తారు. అటువంటివి నమ్మి మోసపోరాదు. సైబర్ నేరగాళ్లు ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్లో పోస్ట్ చేస్తారు, బాధితులు ఆ నంబర్లకు కాల్ చేస్తే వారు అడగడం. స్క్రీన్ షేరింగ్ అడగడం, లేదా వాట్సాప్ కి లింక్ పంపడం ద్వారా డబ్బులు దోచుకుంటారు. కస్టమర్ కేర్ నెంబర్ ల కోసం సంబంధిత వెబ్ సైట్లో మాత్రమే వెతకండి, గూగుల్ లో వెతకరాదు. సైబర్ నేరగాళ్లు నకిలి ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ సృష్టించి, ఆఫర్లు ను చూపించి మీరు కొనే విధంగా చేసి వస్తువు పంపించకుండా లేదా వేరే వస్తువును పంపించి మిమ్మల్ని మోసం చేస్తారు. ఆన్ లైన్ షాపింగ్ చేసేటప్పుడు నమ్మదగిన వెబ్ సైట్లోనే చేయాలి. సైబర్ నేరగాళ్లు %జుశ్రీవషితీశీఅఱష ×వఎం, ఎవష్ట్రఱఎశ్రీవం% మరియు ఇతర వస్తువులను తక్కువ ధరకు అమ్ముతామని సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు ఇచ్చి వస్తువును మీకు చూపించకుండా ముందుగా డబ్బులు వసూలు చేసి మిమ్మల్ని మోసం చేస్తారు. వస్తువును భౌతికంగా చూడకముందే డబ్బులు ఇవ్వరాదు.. సైబర్ నేరగాళ్లు పోలీసులు లాగా వీడియో కాల్ లో మారువేషం వేసి మీరు కేసులో ఇన్వాల్వ్ అయ్యారని భయానికి గురిచేసి మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు. మీరు గమనించాల్సింది ఏందంటే పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ ఎప్పుడు చేయరు. లోన్ యాప్స్ ద్వారా లోన్ తీసుకోకూడదు. ఎందుకంటే లోనే కట్టిన కూడ (రీపేమెంట్) చేసిన తర్వాత కూడా మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు. లోన్ కోసం బ్యాంకును సంప్రదించండి. సైబర్ నేరగాళ్లు కాల్ చేసి లేక సోషల్



మీడియా ప్రకటనల ద్వారా మీకు లోన్ ఇస్తామని నమ్మించి ఆ లోన్ ఇవ్వడానికి ముందే వివిధ చార్జెస్ కింద మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు. గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తామని చెప్తే నమ్మకండి మరియు లోన్ కోసం బ్యాంకును సంప్రదించండి. సైబర్ నేరగాళ్లు ఫోన్ పే, గూగుల్ పి. లేదా ఇతర యాప్ లు ద్వారా చెల్లింపులు చేసి, తర్వాత "పొరపాటుగా పంపించాం" అని చెప్పి ఆ డబ్బులు తిరిగి పంపించాలని కోరుతారు. అది చాలా సార్లు మోసానికి దారితీస్తుంది. సోషల్ మీడియా అకౌంట్స్ లలో ఫోటోలు ప్రైవేట్ గా ఉంచాలి లేనియెడల ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.



**అక్షరరేఖ జులై 19 ఖమ్మం రూరల్ రిపోటర్** నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.

## పాతంగల్ మండల కేంద్రంలో

మన ప్రియతమ నాయకుడు ఐసీసీ మాజీ అధ్యక్షుడు భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** సందర్భంగా పోతంగల్ మండల కేంద్రం లో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గారి శ్రీ పుప్పాల శంకర్ గారి ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ కాప్షన్ శ్రీ డాక్టర్ ఎం ఏ హకీం మాజీ సర్పంచ్ షేరు మాజీ ఎంపీటీసీ రాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యశ్వంత్ యశ్వంత్ , రాజు,మరి తదిత కార్యకర్తలు పాల్గొని స్వీట్లు పంచడం జరిగినది

## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి గారి సైన్యం ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదినం వేడుకల్



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి గైని శంకర్** బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ,నేడు బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ప్రతిపక్ష నాయకులు ,రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి,ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి గణేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి గారు ,మాజీ జెడ్పీటీసీ కొత్తకొండ భాస్కర్ గారు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ గారు,మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధీర్ కుమార్ కు సుమన్ టీవీ 2025 డాక్టర్స్ అవార్డు ప్రధానం




**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా ప్రముఖ ఎముకలు, కీళ్ల నరాలు మరియు వెన్నుపూస వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్ కి సుమన్ టీవీ 2025 డాక్టర్ అవార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు హైదరాబాద్ నోవా టెల్ హెూటల్ లో జరిగిన అవార్డు ఫంక్షన్ లో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో మన అమ్మ హాస్పిటల్ లో తన వైద్య వృత్తిని ప్రారంభించి ఎంతోమందికి వైద్య సేవలు అందించారు. సూర్యాపేట జిల్లాలో ప్రముఖ హాస్పిటల్ లో పనిచేసి సొంతంగా మన అమ్మ హాస్పిటల్ ను స్థాపించి అంతర్జాతీయ స్థాయి పరిమాణలతో కీళ్లు,నరాలు, మరియు వెన్నుపూస సరి చేయు వ్యాధి నిపుణులుగా మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించారు.

## జనగామకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రాక

కాంగ్రెస్ నాయకులు పిలువు



**తరిగొప్పుల ( అక్షర రేఖ ) జూన్ : 19** తరిగొప్పుల మండల కేంద్రములో 20-06-2025 రోజున తరిగొప్పుల మరియు నర్మెట్ట మండలాలకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విచేయుచున్నారు. మండలాల ముఖ్య కార్యకర్తలను కలిసి నర్మెట్ట మండలకేంద్రలోని కె ఆర్ ఎ గార్డెన్ యందు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఈ సభ వేడుకలు జరగనున్నాయి. జిల్లా ఇన్చార్జి అప్జర్వర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైనిక లింగం యాదవ్ వస్తున్న సందర్భంలో తరిగొప్పుల మరియు నర్మెట్టమండల శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు ప్రజల అందరు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయలని కాంగ్రెస్ నాయకుల విన్నపం

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్




**ఉప్పల్ (అక్షర రేఖ) జూన్:19** జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుధ్ధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతు పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమములో బాగాంగ ఉప్పల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్, గాంధీ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ,కాలనీలోని రోడ్లను, చెత్త ఉన్న ప్రదేశాలను శుభ్రపరిచి చెత్త ను ప్రతేక వాహనాలలో ఎత్తివేయడం జరిగింది. లఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, డి ఈ చందన, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మహంకాళి రాజు,అలుగుల అనిల్ కుమార్, నాగారం వెంకటేష్, ప్రేమ్, కుశంగల సతీష్ ముదిరాజ్, కాటపల్లి విజయ్ కుమార్, బొడిగె మల్లేష్,నాగు నాయక్,ఉపేందర్, కావాలి రాము, ప్రశాంత్ రెడ్డి, మరియు శానిటైజర్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు

## ఆరోపణలు నిరూపించండి రాజకీయాలనుంచి తప్పుకుంటా

**సికింద్రాబాద్ :** కాళేశ్వరం కమిషన్ విషయంలో తనపై బురద చల్లడం సరికాదని,తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం లో అవినీతి జరిగిందనే అంశంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అప్పటి మంత్రివర్గ ఉప సంఘం లో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నారని వారికి అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు. బనకచర్ల పై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ లో కొట్లదిందే తానని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తమకు లేదని,రిపోర్ట్ ఇస్తారనేది కూడా లేదన్నారు. వెంటనే సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో భాజాపా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అవినీతి జరిగితే కూడా ఉపేక్షించేది లేదని అన్నారు. కాళేశ్వరం కేసీఆర్ నిర్మించింది కాదని జల యజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3 బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించాలని వెల్లడించారు. ఈనెల 22 న 11 సంవత్సరాల భాజాప పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## మల్కాజిగిరి ప్రజల సమస్యలను తీర్చే ప్రయత్నం చేసాను

**సికింద్రాబాద్ :** ఈటల రాజేందర్ గురువారం మీడియాతో మాట్లాడారు. 11 ఏళ్ల అభివృ ద్ధిపై దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, సమావేశాలు జరుగుతున్నాయి. మల్కాజ్గిరి దేశం లోనే అతిపెద్ద నియోజకవర్గం. 38.4 లక్షల ఓట్లు ఉన్నాయి. బీజేపీనీ 4 లక్షల మెజారిటీతో గెలిపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో పోలైన ఓట్లలో 65 % ఓట్లు వేసి గెలిపిం చారు. ప్రజలు విశ్వాసాన్ని, నమ్మకాన్ని నా మీద ఉంచారు నాకు ఉన్న అనుభవం పరిచ యాలతో.. వారి నోట్లో నాలుకలాగా ఉన్నంతలో వారి ప్రేమను పొందే ప్రయత్నం చేశా ను.. ఉన్నంతలో వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేశానని అన్నారు. 11 సంవత్సరాల మోడీ పాలన సంవత్సర కాలంగా నేను ప్రజల్లో గడిపిన కాలాన్ని ఎగ్జిబిషన్ రూపంలో చెప్పబోతున్నాము. ఉద్యమకాలంలో అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా, తొలి ఆర్థిక మంత్రిగా, కష్ట కాలంలో కరోనా మంత్రిగా పని చేసిన నామీద అపారమైన నమ్మకం ప్రజలకు ఉంది. అనేక ఉద్యమాలు చేసిన వాన్ని కాబట్టి మల్కాజిగిరిలో కూడా ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో నావంతుపాత్ర పోషించానని అన్నారు.

## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

### సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి

జగిత్యాల : వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగాగురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చేదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు సూచించారు. నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచికారీ చేశారనీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ,శ్రీకాంత్ జవాన్లు పాల్గొన్నారు.

## కిల్ సెల్ ఎనీమియాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**జగిత్యాల :** సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించు కొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తినీచి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలాను వరించిన ఎంఎంసీ పదవి

**అదిలాబాద్ :** కష్టాన్ని నమ్ముకున్న వారికి ఎప్పటికి నష్టం జరగదని నిరూపించింది ఓ ఆటోవాలా కథ. డబ్బు, హోదా ఉన్న వారికి మాత్రమే కీలక పదవులు దక్కే

## కోటగిరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి సతీష్ కి యాక్సిడెంట్ అయిందిలి



అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి గైని శంకర్ అని వాసు పోలీసు కానిస్టేబుల్ సీతలె రమేష్ అన్నకి చెప్పడం ద్వారా రమేష్ అన్న వాట్సాప్ స్టేటస్ పెట్టడం వలన 18,000 జమచేసి వారి స్నేహితులు దత్తు పటేల్,కిరణ్ కల్లూరు,పంచరెడ్డి అనికి అందరు కలిసి రాంపూర్ వెళ్లి డబ్బులు అందజేయడం జరిగింది..

## పాతంగల్ మండల కేంద్రంలో

మన ప్రియతమ నాయకుడు ఐసీసీ మాజీ అధ్యక్షుడు భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి శంకర్ కోటగిరి** సందర్భంగా పోతంగల్ మండల కేంద్రం లో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గారి శ్రీ పుప్పాల శంకర్ గారి ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ కాప్షన్ శ్రీ డాక్టర్ ఎం ఏ హకీం మాజీ సర్పంచ్ షేరు మాజీ ఎంపీటీసీ రాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యశ్వంత్ యశ్వంత్ , రాజు,మరి తదిత కార్యకర్తలు పాల్గొని స్వీట్లు పంచడం జరిగినదిద

## గంధం వంశీ దశదిన కర్మకు హాజరైన జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు

తాళ్లూరి డేవిడ్......



**అక్షర రేఖ బోనకల్ మండలం గార్లపాడు** గ్రామంలో బీఎస్పీ పార్టీ మధిర నియోజకవర్గం అధ్యక్షులు గంధం వంశీ ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశదిన కర్మకు హాజరై గంధం వంశీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు మధిర జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి మధిర జనసేన పార్టీ అండగా ఉండిదని సందర్భంగా తెలియజేశారు

# ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నార

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రాయికల్( అక్షర రేఖ)** రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపి ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు.దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తి గా నిలిపాయన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు.నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి ఎంత గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు, నాయకులు ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, వాసం దిలీప్, కొమ్ముల ఆదిరెడ్డి, కడకుంట్ల నరేష్, అశోక్, మోబిన్, మంద రమేష్, రాకేష్ నాయక్,తలారి రాజేష్, బాపురపు రాజీవ్,జక్కుల సాగర్, రాజేష్, నరసింహారెడ్డి, ఆనంద్,పాసం భూమయ్య, పల్లికొండ రమేష్, కాటి పెల్లి రాజశేఖర్, రాజేందర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ డే సందర్భంగా ఆరోగ్యకర సమాజం కోసం 2 రన్ నిర్వహించిన ఎమ్మెల్యే జారె




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** ఒలింపిక్ డే సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణదమ్మపేట మండలంలోని మందలపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల నుండి ఏపీఆర్ఎస్ పాఠశాల వరకు ప్రత్యేకంగా 2రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఔత్సాహికులు విద్యార్థులు ఉపాధ్యాయులు క్రీడాకారులు పోలీస్ సిబ్బంది మీడియా ప్రతినిధులు సహా స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఒలింపిక్ డే అంటే కేవలం క్రీడలు ఒక్కటే కాదన్నారు ఆరోగ్యానికి క్రమశిక్షణకు యువత శారీరకంగా ఫిట్‌గా ఉండేందుకు దోహదపడుతుంది అన్నారు ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## పల్లె దవాఖాన ద్వారా జలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖాన, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు బోనాలు



**రాయికల్ ( అక్షర రేఖ)** రాయికల్ పట్టణం లోని కుమ్మర శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో కుమ్మరకులం గ్రామంలోని గ్రామదేవతలకి బోనం సమర్పించడం ఆనవాయితీ గా వస్తున్నది. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడి ,పంట సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సకాలంలో, సమృద్ధిగా కురిసి పంటలు పండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.ఇలా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసంఘము అధ్యక్షులు కొత్తపెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, సంఘ సభ్యులు గంగాధరి రాజేశం గంగాధరి నందు, కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఈ నెల 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం విజయవంతం చేయాలి

ఎజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/( అక్షర రేఖ)జూన్:19** ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని.. అవగాహన కల్పిస్తారని.... తప్పక అందరూ ప్రతిరోజు ఆచరించాలని సూచించారు ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల లో, కాలేజీలలో.. ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ కోరారు. ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు

## అతివ కి అండగామహిళలకి ఆర్ధిక వనరుగా మారుతున్న ఇందిరా మహిళా శక్తి పథకం

బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయం లో వనిత టీ స్టాల్ ని ప్రారంభించిన కలెక్టర్

మహిళల ఆర్థిక స్వాలంబనే లక్ష్యం


జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/( అక్షర రేఖ)జూన్:19** రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానిక ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని...అందుకనుగుణంగా మహిళా సంఘా సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్ లను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్తెలిపారు బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే షగ్ సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండు లక్షల ఋణం పొంది వనిత టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నారు దీనిని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని... జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేసి.... ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని... కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ... స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు డిమాండ్ కి తగ్గట్టు గా బిజినెన్ ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు అనంతరం వనిత టీ స్టాల్ లో అందరికి కలెక్టర్ టీ ఆర్డర్ చేసి.. అట్టి బిల్ మొత్తాన్ని యజమాని రేణుక కి అందించారు ఈ కార్యక్రమం లో డి ఆర్డీ ఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, డి టి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపుల ఎదుగుదలకు కృషి చేస్తా..

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు!



**బాన్సువాడ జూన్ 19 అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండల నికి చెందిన మున్నూరు కాపు అధ్యక్ష కార్యదర్శులు గురువారం ఇండస్ట్రీస్ చైర్మన్ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకు కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు . అనంతరం కాసుల బాలరాజు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని ప్రతి గ్రామంలో మున్నూరు కాపు కళ్యాణమండపాలు, ప్రభుత్వం ద్వారా రావలసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోవాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ రాజకీయపరంగా వెనుకబడ్డారని ఆయన పేర్కొన్నారు మున్నూరు కాపులకు ఏ కష్టం వచ్చినా నేను మీ ముందు ఉండి మీకు ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మేకల విటల్ ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కే హైమావతి.





**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి..** హుస్నాబాద్ పట్టణంలోనీ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. చెరువు ఎఫ్ టి ఎల్ లెవెల్ ప్రకారం హద్దులు వెయ్యాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపారు. గ్రనైట్ ఇతరత్రా సామాగ్రి నాణ్యమైన వాడాలని సూచించారు. నిర్ణిత కాలం లోపు సుందరీకరణ పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. గౌరవెల్లి రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ స్టేటస్ మరియు నిర్మించాల్సిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ మరి వాటికి అవసరమైన భూసేకరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రాజెక్ట్ నిర్మాణం దాదాపు పూర్తయినందున డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం ద్వారా అయ్యేల భూసేకరణ త్వరగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఇరిగేషన్ శాఖ ఈ ఈ రాములు నాయక్, తహసిల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వాహనం బోల్తా



**అక్షర రేఖ ఆర్ సి బాన్సువాడ జూన్ 19** వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా కారు గురువారం ఉదయం అదుపుతప్పి బోల్తా పడింది. కారులో సురేష్ బాబా, , కుమార్, వెంకట్ ముగ్గురు కలిసి హైదరాబాద్ వెళ్తుండగా వర్ని మండలం కూనిపూర్ శివారులో ఈ సంఘటన జరిగింది ఒక్కసారిగా అదుపుతప్పి పొలంలోకి తీసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరి కాళ్లకు గాయలైనట్లు తెలిసింది.

# సాయిరామ్ హాస్పిటల్స్ లో ఘనంగా వరల్డ్ కిడ్నీ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్, ఫీవర్ క్లినిక్ ప్రారంభించిన సాయిరామ్ హాస్పిటల్స్ ముఖ్య అతిధిగా హాజరైన ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న వందకు పైగా స్టూడెంట్స్ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో కిడ్నీ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిడ్నీ క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం, రోగులు, వారి కుటుంబాలకు నిపుణుల సంప్రదింపుల ద్వారా మద్దతు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ జంగాలా ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ వైద్య నిపుణులు, కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ, చికిత్స గురించి సమాచారాన్ని అందించారు. ఖమ్మం %++ు ం% ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ "గత కాలంలో అంటువ్యాధులు చాలా ఎక్కువగా ఉండేవి, ఇప్పుడు అవి తగ్గుముఖం పట్టి, కాన్సర్ సంబంధిత వ్యాధులు ఎక్కువయ్యాయి, కాన్సర్ మహమ్మారిలా మారి ప్రాణాంతకం కాకముందే గుర్తించి చికిత్స పొందడం ఉత్తమం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎం.డి తో పాటు డాక్టర్ స్వాతి జంగాల చైర్మన్, శ్రీధర్ జంగాల - డైరెక్టర్, డాక్టర్ వెంకటేష్ సి.ఈ.ఓ, డాక్టర్ విజేష్ వర్మ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పున్న సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ను ప్రారంభించారు, ఎవరికైతే కాన్సర్ నిర్ధారణ పై సందేహాలు




ఉంటె ఫ్రీ గా సాయి రామ్ హాస్పిటల్స్ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ని సందర్శించొచ్చు. వీటితో పాటు చికిత్స ఖర్చులను సులభమైన వాయిదాలలో చెల్లించే సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక రాబోయే వర్షాకాలంలో జ్వరాలు, ఇన్ఫెక్షన్ల నివారణ కోసం ప్రత్యేక ఫీవర్ క్లినిక్ కూడా

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో



**బాన్సువాడ టౌన్ అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూన్19.** గురువారం బాన్స్ వాడ నియోజక వర్గంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ , కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ ,సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి , షాహబ్ , నార్ల సురేష్ , రవీందర్ ,వాహబ్ , షోయెబ్ , మోహన్ నాయక్ ,తదితరులను పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగింది



**బాన్సువాడ టౌన్ అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి జూన్ 19.** గురువారం బాన్సువాడ పట్టణంలోని ఐదో వార్డులో ఏషాల శైలజ భాస్కర్ ఇందిరమ్మ ఇల్లు ముగ్గు వేయడం జరిగింది ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడా భాస్కర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ మున్సిపల్ వర్డ్ ఇంచార్జ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న టెక్ టీమ్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాల ఈడార్ అప్లికేషన్ గురించి అవగాహన కల్పించిన జిల్లా నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ టీమ్ మేనేజర్స్ రవితేజ మరియు సుజాత



**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి.** రోడ్డు ప్రమాద బాధితులకు 1,50,000 వరకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్, (ఐరాడ్) ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఈడార్) ఎలక్ట్రానిక్ డాటా ఆక్సిడెంట్ రిపోర్ట్ రోడ్డు ప్రమాదాల మరియు వివరణాత్మక నమోదులు -1 నుండి -20 వరకు అన్ని పోలీస్ స్టేషన్ల టెక్ టీం ఇబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఆసుపత్రిలలో నగదు రహిత చికిత్స మరియు మరియు రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి బీమా క్లెయిమ్‌లను అందించడానికి ఈ ఫారమ్‌లు ఉపయోగపడతాయి. ఈ ఫార్మ్ ఎలా ఫిలప్ చేయాలి బాధితులకు ఎలా న్యాయం చేయాలి నగదు రహిత చికిత్స మరియు బీమా క్లైమ్ గురించి టెక్ టీమ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, కుమార్ మురళి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, జిల్లాలో ఉన్న టెక్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా టీమ్ మేనేజర్స్ రవితేజ మరియు సుజాత పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినందుకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారు అభినందించారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

-జిల్లా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



**జనగామ జిల్లా / అక్షర రేఖజూన్19:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృషమూర్తి,కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగారబోయిన జానకిరాములు,నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపల్లుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు బొల్లం రంజిత్ కుమార్, రాస మల్ల మల్లేష్, చిట్యాలస్వామి, బొడ్డు రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కే హైమావతి

**అక్షర రేఖ న్యూస్, జూన్ 19, సిద్దిపేట ప్రతినిధి..**హుస్నాబాద్ పట్టణంలోనీ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. చెరువు ఎఫ్ టి ఎల్ లెవెల్ ప్రకారం హద్దులు వెయ్యాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపారు. గ్రనైట్ ఇతరత్రా సామాగ్రి నాణ్యమైన వాడాలని సూచించారు. నిర్ణిత కాలం లోపు సుందరీకరణ పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. గౌరవెల్లి రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ స్టేటస్ మరియు నిర్మించాల్సిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ మరి వాటికి అవసరమైన భూసేకరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రాజెక్ట్



నిర్మాణం దాదాపు పూర్తయినందున డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం ద్వారా అయ్యేల భూసేకరణ త్వరగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ రాములు నాయక్, తహసిల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ంతక్షణమే పరిష్కారం అయిన మహిళా రైతు సమస్య

**జనగామ జిల్లా/( అక్షర రేఖ)జూన్:19** ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్అన్నారు గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని



పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. సదస్సు లో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు .. పాస్ బుక్ లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడం తో.. ఈనాటి రెవెన్యూ సదస్సు లో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది వెంటనే తహసీల్దార్ స్పందించి.. భూ భారతి పోర్టల్ లో ఆమె పేరు ను సవరించారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్, డి. టి పాల్గొన్నారు

## రచ్చబండ కార్యక్రమం కార్యక్రమం విజయవంతం.



**రఘునాథపల్లి/ అక్షర రేఖ)జూన్:19** రఘునాథపల్లి మండలంలోని కుర్చపల్లి గ్రామంలో శక్తి కేంద్ర ప్రముఖ్ వాసుదేవ రెడ్డి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ భారతదేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వదేశీ విధానంతో భారతదేశ రక్షణ వ్యవస్థ గతంలో కంటే పది రెట్లు పట్టిష్ట మైందని, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవి.ఎన్.రెడ్డి, మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్, కల్నల్ డా. మాచర్ల బిక్షపతి,సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్,ఎక్స్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ కావటి ముత్యాలు, విజయ భాస్కర్ రెడ్డి,లెక్కల దామోదర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు. ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్,గాదె ఉపేందర్,ద్యావర రాజు, మల్కపురం శ్రీకాంత్, కీర్తి వెంకటేశ్వర్లు, కట్ల సదానందం, బూత్ అధ్యక్షులు యాకూబ్ రెడ్డి, సాంబరాజు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడితో చిన్నారి గాయపాటు

ంతల్లిపైనా దాడికి యత్నం స్థానికుల్లో భయాందోళనలు



**రాజంపేట జూన్ 19 అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి** రాజంపేట మండల కేంద్రంలో వీధికుక్కల దాడి చిన్నారి ప్రాణాలను బెట్టే స్థాయికి చేరింది. గడ్డమిడి నిధ్విత్ నాని (6) అనే చిన్నారి ట్యూషన్‌కు వెళ్లేందుకు సాయంత్రం ఇంటి బయటకు వచ్చిన సమయంలో గుంపుగా వచ్చిన వీధికుక్కలు అతనిపై దాడి చేశాయి. ఒక కుక్క చిన్నారి ముడ్డిని కరచి తీవ్రంగా గాయపరిచింది. ఈ దృశ్యాన్ని గమనించిన తల్లి సంతోష అక్కడికి పరుగెత్తి కుక్కలను తరుమే ప్రయత్నం చేసింది. అయితే కుక్కలు ఆమెపైనా దాడి చేయబోయాయి. ఆ సమయంలో అటుగా వెళ్లిన ఓ వ్యక్తి ధైర్యంగా స్పందించి కట్టలతో కుక్కలను తరిమాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలుడు చికిత్సలో ఉన్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామంలో వీధికుక్కల పెరిగిన ఉనికి పట్ల ప్రజల్లో భయం నెలకొంది. చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని వారు చెబుతున్నారు. ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల వేట, నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆపద వస్తే ముందు వరుసలో ఆర్ఎంపి సీతలే రమేష్,!



**కోటగిరి జూన్ 19 అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి** కోటగిరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి సతీష్ కి యాక్సిడెంట్ అయిందని పోలీసు కానిస్టేబుల్ వాసు సీతలె రమేష్ కు తెలియజేసి వాట్సాప్ స్టేటస్ పెట్టడం వలన వెంటనే స్పందించిన డాక్టర్ ఆర్ఎంపి సీతాలే రమేష్ వారి స్నేహితుల ద్వారా 18,000 జమచేసి వారి ఇంటికి స్నేహితులు దత్తు పటేల్,కిరణ్ కల్లూరు,పంచరెడ్డి తో కలిసి రాంపూర్ వెళ్లి డబ్బులు అందజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు డాక్టర్ సీతాలే రమేష్ కు అభినందించారు.

## జూన్ 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం కోరుతూ

పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ర్యాలీ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూన్ 19** ఖమ్మంఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ప్రజలను చైతన్య వంతులు చేయడానికై పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులు మరియు పాదం, వర్తమాన్ యోగా సెంటర్ వారు పెద్ద ఎత్తున యోగా ర్యాలీ మరియు మానవ హారాన్ని నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామనాధం, రాకమ్ శ్యాం బాబు, యోగా నిపుణులు సంధ్య పిలుపునిచ్చారు. యోగా సంబందించిన నినాదాలతో పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మయూరి సెంటర్ లో మానవ హారం నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవం రోజున ఖమ్మం నగర ప్రజలు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామిణ వైద్యులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు, విజయ్,వెంకట్,మందా వెంకటేశ్వర్లు, సావిత్రి,స్వరూపరాణి,భాగ్యలక్ష్మి, యోగా నిపుణులు మమత, వాణి మరియు కొండపల్లి జగన్,గిరి, షఫీ,భాస్కర్, నల్లమోతు వెంకటేశ్వరావు ,శ్రీనివాస్,సీతమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareknadaily@gmail.com